సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 9 జూలై 2024 పేజీలు 9

# మొక్కలు నాటిన మంత్రి

- రామంతపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం, మేయర్, డిప్యూటీ మేయర్ కమిషనర్
- నాటిన మొక్కలను కాపాడడంలో సామాజిక బాధ్యత తీసుకోవాలి మంత్రి
- సమాజానికి పనికివచ్చే అవసరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు.



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : సమాజానికి పనికివచ్చే అవసరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర బీసీ, రవాణా, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,

మిగతా 2లో

## ఈఎస్‌సిఐ కాలేజీని సందర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**మంత్రులకు కాలేజీని పరిసరాలను నూతన బిల్డింగును చూపిన డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు**



హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి): ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా గచ్చిబౌలిలోని కాలేజీ పరిసరాలను ఈఎస్సీఐ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జెఏసి రంజన్ బూర వెంకటేశం, ఈఎస్సి ఐ కాలేజీని సందర్శించారు. అనంతరం అక్కడ నేర్పుతున్న స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ నైపుణ్యాలను పరిశీలించి వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు వారి బృందం మధ్యాహ్నం భోజనం చేసి సమీక్ష సమావేశాన్ని ముగించారు. ఈఎస్ఐ కాలేజీని రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు సందర్శించినందుకు డైరెక్టర్ జి రామేశ్వరావు ఆనందం వ్యక్తం చేశారు.



## నూతన ఆవిష్కరణలకు హైదరాబాద్ జిల్లా వేదిక కావాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన ఆవిష్కరణలకు హైదరాబాద్ జిల్లా వేదికగా నిలవాలని,అందరు ఇట్టి అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా మీ ఆవిష్కరణ ప్రదర్శించే నూతన ఆవిష్కరణలకోసం ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని ఆయన సూచించారు.

మిగతా 2లో

## పరిశుభ్రతలో శేరిలింగంపల్లి జోన్ ముందుడాలి

**జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ పరిశుభ్రతలో ముందు వరుసలో ఉండేలా అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని సర్కిళ్ల పరిధిలో జెడ్ సి ఉపేందర్ రెడ్డి ఉదయం పర్యటించారు.

మిగతా 2లో

# ఆల్వాల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పార్క్ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడండి

## డిసికి వినతి పత్రం అందజేశిన కాశివురం కాలనీ వాసులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి లో భాగంగా నాలుగు ఫిర్యాదులు అందాయని, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. 133 మచ్చ బొల్లారం డివిజన్ కాలనీల జేఏసీ చైర్మన్ మన్మధ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి సోమవారం వినతి పత్రంలో అందజేశారు. కాశివురం లోని ప్రభుత్వ భూమిని( పార్కు) ను భూ కబ్జాదారులు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నా యని, రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ కాకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని జిహెచ్ఎంసి వారు పార్క్ ను అభివృఎద్ధిపరిచి, కాలనీ వారికి అందుబాటులో తేవాలని వారు వినతి పత్రం అందజేశారు. సెయింట్ మైకేల్ స్కూల్ వద్ద స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు ఒకేసారి జమ కావడంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఆర్ కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, నవీన్ కుమార్, బుచ్చిరెడ్డి, మోహన్రావు ,తిరుపతిరెడ్డి, విష్ణు, రెహమాన్, రమేష్ రావు, తేజ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో వైయస్ఆర్ జయంతి వేడుకలు

## వైఎస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అభిమానులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు వై.యస్ రాజశేఖర్రెడ్డి జయంతి వేడుకలు వనస్థలిపురంలో ఘనంగా జరిగాయి. వనస్థలిపురంలోని వై.యస్.ఆర్ అభిమానులు వనస్థలిపురం రెడ్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానికులకు మిఠాయిలు పంచి పెట్టారు. ప్రజల కోసం పుట్టి, ప్రజల పక్షాన నిలిచి, ప్రజలతో కలిసే పయనంలో అశువులు బాసిన అందరి బంధువు దివంగత నేత డా. వై.యస్ రాజశేఖర్రెడ్డి అని ఈ సందర్భంగా అభిమానులు గుర్తు చేసుకున్నారు. తెలుగు ప్రజల గుండెల్లో రాజన్న ముద్ర మారదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో బీరం శ్రీధర్, సుజిత్రెడ్డి, సంరెడ్డి భుజంగరెడ్డి, మిట్టా రామ్మోహన్, సునిల్రెడ్డి, సందీప్, వేణుగోపాల్రెడ్డి, వినీల్రెడ్డి, న్యూటన్, రూపేష్రెడ్డి, పంతంగి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఐటీసీ ఆశీర్వాద్ స్వాస్తి నెయ్యి విడుదల




హైదరాబాద్,మేజర్న్యూస్ః ఐటీసీ నుండి ప్రముఖ డైరీ బ్రాండ్ ఆశీర్వాద్ స్వాస్తి లోయర్ కొలెస్ట్రాల్ నెయ్యి విడుదల చేసింది. ఈ శ్రేణిలో మొదటగా, ఆశీర్వాద్ స్వాస్తి నెయ్యి, ఆవు నెయ్యి యొక్క సువాసన గొప్ప రుచిలో ఎలాంటి రాజీ లేకుండా సాధారణ ఆశీర్వాద్ ఆవు నెయ్యి కంటే 90 శాతం తక్కువ కొలెస్ట్రాల్ను అందిస్తోందని

ఐటిసి డైరీ బెవరేజెస్ విభాగ మార్కెటింగ్ హెడ్ అభిషేక్ మెహరోత్ర చెప్పారు. ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలు, ప్రత్యేకించి కొలెస్ట్రాల్కు చెందినవని, చాలామంది వినియోగదారులు కొలెస్ట్రాల్కి భయపడి
గణనీయంగా నెయ్యిని తగ్గించడానికి లేదా పూర్తిగా నెయ్యిని నెయ్యి–ఆధారిత వంటకాలను తగ్గించారన్నారు.

ఆశీర్వాద్ స్వాస్తి యొక్క కొత్త లోయర్– కొలెస్ట్రాల్ నెయ్యి వినియోగదారులు తమ ఆరోగ్య/ఫిట్ నెస్ లక్ష్యాలను పూర్తి చేస్తూనే తమకు ఇష్టమైన వంటకాలు తీసుకునేలా చేస్తుందన్నారు. ఆశీర్వాద్ స్వాస్తి సరికొత్త ఆఫరింగ్ ఆరోగ్యవంతమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడాన్ని కొనసాగిస్తూనే సంప్రదాయబద్ధమైన ఆవు నెయ్యి యొక్క రంగు, రుచి, పరిమళాన్ని సంరక్షిస్తోందన్నారు.

ఆశీర్వాద్ స్వాస్తిలో కొలెస్ట్రాల్ నెయ్యి విలక్షణమైన లోయర్–కొలెస్ట్రాల్ అడ్సార్ప్షన్ ప్రక్రియను వినియోగించి తయారు చేయబడిందన్నారు. ఫలితంగా సాధారణ ఆశీర్వాద్ స్వాస్తి ఆవు నెయ్యి కంటే 90 శాతం తక్కువ కొలెస్ట్రాల్ ఉంటుందన్నారు. నెయ్యిలో కొలెస్ట్రాల్ను తగ్గించడానికి ఈ ప్రక్రియ ఆధునిక ప్రక్రియను వినియోగిస్తుందన్నారు. లోయర్–కొలెస్ట్రాల్ నెయ్యి నాణ్యత, రుచి, పరిమళం ఆవు నెయ్యి వలే నిలిచి ఉండటాన్ని ఇది నిర్ధారిస్తుందని, ఈ ప్రక్రియ ఐటీసీ వారి ఎల్ ఎస్ టీసీలో (లైఫ్ సైన్సెస్ టెక్నాలజీ సెంటర్) అభివృద్ధి చేయబడిందని చెప్పారు.

# కారుపై విరిగిపడిన చెట్టు కొమ్మ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సిపిఐ పార్టీ ఆఫీస్ మగ్దూం భవన్ పక్క గల్లీలో వెళ్తున్న కారుపై చెట్టు కొమ్మ విరిగి పడిన ఘటన సోమవారం సంభవించింది. ఘటన తెలిసిన వెంటనే కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ సూచన మేరకు రామన్ గౌడ్ ప్రమాద స్థలానికి వెళ్లి డిఆర్ ఎఫ్ అధికారులకు ఫోన్ చేసి వాహనాన్ని రప్పించారు. అనంతరం విరిగిపడిన చెట్టు భాగాలను తొలగించి కారుని సురక్షిత ప్రాంతానికి తరలి. కారులో వ్యక్తి ఉన్నప్పటికీ అదృఎష్టవశాత్తు ఎటువంటి గాయాలు కాలేదని రామన్ గౌడ్ తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్ బస్తీల్లో చెట్లు తీవ్రంగా పెరిగి ఉన్నాయన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. జిహెచ్ఎంసి అధికారులు డివిజన్లో పర్యటించి ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్లను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టికూటి రామారావు, సత్యం ,డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన చిన్నారి కుటుంబానికి రివార్డు అందజేసిన శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి గత జూన్ 30 వ తేదీన మునుపెన్నడూ లేని విధంగా ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని 220 మంది అవివాహిత యువతీ యువకులు పాల్గొని గత రికార్డులను బ్రేక్ చేయడం చాత్తాద శ్రీ వైష్ణవ ఉభయ రాష్ట్రాల కమ్యూనిటీని విస్మయపరిచింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఈ మధ్యనే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన తిర్కోవళ్లూరి వెంకటేశ్వర్లు మనుమరాలు చిన్నారి కైరాకు శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి ప్రకటించి ఆదివారం శ్రీ రామాంజనేయ దేవాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆ రోజు ప్రకటించిన కాంట్రిబ్యూషన్ 11 వేల రూపాయలు వారికి అందజేశారు. సమావేశంలో దాశరథి వెంకటరమణ సంయుక్త కార్యదర్శి, పరాంకుశం లక్ష్మణ స్వామి గౌరవాధ్యక్షులు, తిర్కవళ్లూరి వెంకటేశ్వర్లు, పట్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి, బోధనం పరాంకుశం అధ్యక్షుడు, తిరునగరి నరసింహం కార్యదర్శి పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి కృషితోనే శ్రీశైలం హైవే రోడ్డుకు మరమ్మతులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 08):జల్ పల్లి మున్సిపాలిటీలోని శ్రీశైలం హైవే రోడ్డు మరమ్మత్తుకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితోనే మున్సిపాలిటి నిధులు ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ అన్నారు.గతరెండు సంవత్సరాలుగా శ్రీశైలం హైవే ఎర్రకుంట రోడ్డుపై మురుగు నీరు పారుతుండడంతో రోడ్డు గుంతల మయంగా మారి, వాహనదారులకు ఇబ్బందులు కలిగి, తరచూ ట్రాఫిక్ జామ్ అవుతుందని అన్నారు.ఈ విషయం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రంగా రెడ్డి జిల్లా కలెక్టర్, జల్ పల్లి మున్సిపాలిటి కమిషనర్ తో మాట్లాడి ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారన్నారు.

# మొక్కలు నాటిన మంత్రి

**మొదటి పేజి తరువాయి** :డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆమ్రపాలి కాట, ఉప్పల్ శాసనసభ్యులు బి.లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ కమిషనర్ యు బి డి సునంద, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భవిష్యత్ తరాల వారికి మంచి వాతావరణం అందించాలని లక్ష్యంతోనే వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా 30 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ చేసినట్లు అందులో భాగంగా నేడు పాలిటెక్నిక్ కళాశాల లో మొక్కలు నాటే వన మహోత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సోమవారం నాడు 30 సర్కిల్లోని 56 లొకేషన్ లో మొత్తం 7134 మొక్కలు నాటేందుకు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసిన ప్రజల సహకారంతోనే విజయవంతం అవుతాయని, మొక్కలు నాటడం కాదు వాటి బాధ్యత ను కూడా ప్రజలు తీసుకోవాలని నాటిన మొక్కలను కాపాడడంలో సామాజిక బాధ్యత తీసుకోవాలని, కాలుష్యం పెరిగితే వచ్చే తరం మనల్ని క్షమించదని, అందుకు ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులు బంధువులతో పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. మొక్కలు నాటడం ఆడంబరం కాదని అది సమాజ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రజలందరూ శుద్ధ శుద్ధితో వణమాసంలో పాల్గొనాలని అన్నారు. వచ్చే పది ఏళ్లలో మేము నాటే మొక్కలను ప్రజలు చూస్తారని అటవీ శాఖ ఆధ్వర్యంలో సమాజానికి మంచి మేలు చేసే మొక్కలను తీసుకువచ్చి నాటడం జరుగుతుందని వాటిని పెంచే బాధ్యత ప్రజలు తీసుకోవాలని మంత్రి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం 30 లక్షలు కాగా జిహెచ్ఎంసి లో గత అనుభవాలను దృఎష్టిలో పెట్టుకొని 60 లక్షల మొక్కలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. జిహెచ్ఎంసి లో గతంలో చేపట్టిన మొక్కలు నాటిన సందర్భంగా ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ నగరానికి గ్రీన్ అవార్డు రావడం జరిగిందని, ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా 2021 సంవత్సరంలో నే 147% అటవీస్తం పెరిగినట్లు గుర్తించిందని అన్నారు. నగరంలో 33.15; కిలోమీటరు ఉన్న అటవీ విస్తీర్ణం 81.81 కిలోమీటర్ల వరకు అటవీ విస్తీర్ణం పెరిగినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా నగరంలో కళాశాలలు, ఖాళీ స్థలాలు, పార్కులలో, సెంట్రల్ మీడియం లో, రోడ్డుకిరువైవులా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నట్లు మేయర్ వెల్లడించారు. ఈ సమావేశంలో అంబర్పేట్, హ్యాబ్సిగూడ, ఉప్పల్, మల్లాపూర్, చిలుకా నగర్, చర్లపల్లి, మీర్ పేట్, ఏస్ బి కాలనీ, నాచారం కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో శేరిలింగంపల్లి జోన్ ముందుడాలి

**మొదటి పేజి తరువాయి** :ఈ సందర్భంగా జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ నుంచి మల్కం చెరువు వరకు రెండున్నర కిలోమీటర్లు కాలినడకన. ఫుట్ పాతులు రహదారులు పారిశుధ్య పనులను పరిశీలించారు. కేశవ్ నగర్ ఆదర్శ్ నగర్ లలో పర్యటించి పరిశుభ్రత చర్యలను తనిఖీ చేశారు. అనంతరం సందర్భంగా జెడ్ సి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రహదారులను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని ఫుట్ పాత్ లు శుభ్రంగా ఉండాలని, చెత్త ఇతర వ్యర్థాలు రహదారులపై కనపడ వద్దని సిబ్బందిని ఆదేశించారు. పాదచారులు రోడ్డు దాటేందుకు అనువైన జీబ్రా క్రాసింగ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ నగేష్,ఎస్ ఆర్ పిలు ఇతర విభాగాల అధికారులు ఉన్నారు.

## నూతన ఆవిష్కరణలకు

# హైదరాబాద్ జిల్లా వేదిక కావాలి



**మొదటి పేజి తరువాయి** : విద్యాశాఖ అధికారులతో పాఠశాలలతోపాటు గ్రామాల్లో ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు,15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ,విద్యార్థుల ఆవిష్కరణ, విద్యార్థుల,వ్యవసాయ రంగం,సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగలవారు ఆవిష్కరణ పేరు,ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో,ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు,100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెం.9100678543 కు పంపాలని ఆయన సూచించారు. పేరు, వయస్సు,ఫోటో వృత్తి,గ్రామం పేరు,జిల్లా పేరుతో పూర్తి వివరాలతో ఆగస్టు,3వ తేదిలోపు పంపించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కదిరివన్,డి.ఈ.ఓ. ఆర్. రోహి ణి,,డి.ఎస్.ఓ. రమేష్,ఈ–డి ఎం రజిత,డి.పి.ఆర్.ఓ.ఎం.ఏ.కరీం,ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా రిప్రెసెంటివ్ వినీత్ సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మదర్ ఫౌండేషన్' వైద్యరత్న అవార్డుల ప్రదానం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యదినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యరత్న-అవార్డులను రవీంద్రభారతిలో ప్రదానం చేసారు.వ్యవస్థాపక అధ్యక్షులు అంకినేపల్లి మల్లికార్జున్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు-రాఘవ, సాయినాథ్, ఆర్.సాయికుమార్‌లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. బీసీ కమిషన్ ఛైర్మెన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రుద్రరాజు పద్మరాజు, డా.జీ.చిన్నారెడ్డి, ప్రొ.డీకేరెడ్డి, డా.జీ.చిన్నారెడ్డి, ప్రొ.డీకే రెడ్డి,డా.ఏ.భరత్ ప్రకాశ్, డీఎల్ పాండు ,కంజర్ల ఈశ్వరాచారి అతిథులుగా హాజరయ్యారు. సుమారు 26మంది డాక్టర్లను సత్కరించారు.వైద్యరత్న పురస్కారాలను ప్రదానం చేసారు.

## ముస్లిం కవిత్వం 'దర్ద్' ఆవిష్కరణ ...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మూలవాసి ముస్లీం కవిత్వం 'దర్ద్' ఆవిష్కరణ సభ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.సాహితీవేత్తలు-నస్రీన్‌ఖాన్, యాకూబ్, అంబటి సురేంద్రరాజు, జి.లక్ష్మీనరసయ్య, సామిడి జగన్‌రెడ్డి, మెర్సీమార్గరేట్,పసునూరి రవీందర్, శ్రీరామ్ పుప్పాల,స్కైబాబా లు అతిథులుగా పాల్గొన్నారు. . హర్యాలీ ముస్లీం రచయతల వేదిక,బహుజన్ రైటర్స్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## సమ్మోహనంగా భరత నాట్య ప్రదర్శన

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : కనకదుర్గ నృత్యవిభావరి 42వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో భరతనాట్యప్రదర్శన సమ్మోహనంగా సాగింది. ప్రొ.భట్టు రమేశ్,పండిట్ అంజిబాబు, ప్రొ.భాగవతుల సేతురామ్,గుదిబండి వెంకటరెడ్డి, లంక లక్ష్మీనారాయణ, డా.మహ్మద్ రఫీ-అతిథులుగా పాల్గొన్నారు. శ్రీవల్లిశర్మ,శ్రీధరాచార్య,కేఎల్ఎన్‌మూర్తి,ప్రకాశ్ -సాంకేతిక సహకారం అందిస్తున్నారు.కనకదుర్గ నృత్యవిభావరి వ్యవ స్థాపకులు నిర్మలా ప్రభాకర్ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. డా.అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు,సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు సభాకార్యక్రమానికి అధ్యక్షత సభాధ్యక్షత

## ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు గ్లోబల్ సిఎస్ఆర్ ఈఎస్‌జి అవార్డులలో "టాప్ 10 బెస్ట్ ఎన్‌జిఓస్ ఆఫ్ ది ఇయర్ 2024" పురస్కారం




హైదరాబాద్, జూలై 2024: గుర్గావ్ లోని హయాత్ రెజెన్సీలో జరిగిన ప్రతిష్టాత్మక గ్లోబల్ సిఎస్ఆర్ %డ% ఈఎస్జి అవార్డ్స్ 2024 లో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు టాప్ 10 బెస్ట్ ఎన్‌జిఓస్ ఆఫ్ ది ఇయర్ %-% 2024 పురస్కారం పొందింది. ఇందులో పలుకుబడి గల ప్రముఖులు సమావేశమయ్యారు. ఎల్విపిఇఐ తరపున పబ్లిక్ రిలేషన్స్ మరియు డోనర్ ఎఫైర్స్ బృందంలోని మహావీర్ సి జైన్ పురస్కారాన్ని స్వీకరించారు. పురస్కారాన్ని స్వీకరించడంపై స్పందిస్తూ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ "సిబ్బంది అందరి అవిరామ అంకితభావం, మా దాతలు మరియు భాగస్వాముల అచంచల మద్దతుకు పురస్కారం ఒక నిదర్శనం. ఇటువంటి పురస్కారాలు అందరూ చూడగలగాలి అనే మా కృషిని కొనసాగించడానికి ప్రేరణనిస్తాయి," అన్నారు.కార్పొరేట్ల సిఎస్ఆర్ మరియు ఈఎస్జి విధులను చర్చించి, సమీక్షించడానికి, ఈ విధులను అర్థవంతంగా నెరవేర్చడానికి మరియు శాశ్వత ప్రభావాన్ని సృష్టించడానికి వారితో భాగస్వామ్యం ఉన్న ఎన్‌జిఓలను మరియు సామాజిక సంస్థలను గుర్తించడానికి గ్లోబల్ సిఎస్ఆర్ మరియు ఈఎస్జి పురస్కారాలను రూపొం దించారు. కంటి ఆరోగ్య రంగంలో కృషికి ఎల్విపిఇఐ టాప్ 10 బెస్ట్ ఎన్‌జిఓస్ ఆఫ్ ది ఇయర్ %-% 2024 పురస్కారం అందుకున్నది. ఎల్విపిఇఐ కంటి ఆరోగ్య పిరమిడ్ భారతదేశంలో 150 మిలియన్ ప్రజలను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్నది. ఇది ప్రతి సంవత్సరం 2 మిలియన్లకు పైగా కంటి సంరక్షణా సేవలను (150,000 శస్త్రచికిత్సలతో సహా) అందిస్తున్నది. ఇందులో దాదాపు 50% సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా రోగులకు ఉచితంగా ఇవ్వబడ్డాయి. 50,000కు పైగా మార్పిడులు చేయడంద్వారా ఇది ప్రపంచంలోని అతిపెద్ద కార్నియా మార్పిడి కేంద్రాలలో ఒకటి.ఎల్విపిఇఐ ఇప్పటివరకూ 62000ం భారతీయ మరియు ప్రపంచ కంటి సంరక్షణా నిపుణులకు శిక్షణనిచ్చింది. కొన్ని అత్యంత ప్రతిష్టాత్మక వైద్య జర్నళ్లలో 4500ం పరిశోధనా వ్యాసాలను ప్రచురించింది.వినూత్నమైన ఎల్విపిఇఐ 'ఐ హెల్త్ పిరమిడ్' మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సరైన మరియు సరసమైన కంటి సంరక్షణ లభ్యతను నిర్ధారించే ఒక ప్రత్యేకమైన సమగ్ర కంటి సంరక్షణా పంపిణీ నమూనా. గ్రామీణ సమాజాలలో పెట్టిన శాశ్వత కంటి సంరక్షణా కేంద్రాలు ద్వితీయశ్రేణి మరియు అత్యంత జటిలమైన కేసులకు చికిత్స చేయడానికి సంసిద్ధపరచిన అత్యాధునిక తృతీయశ్రేణి కంటి సంరక్షణా కేంద్రాలతో అనుసంధించబడతాయి. పరిమితమైన స్థోమత మరియు కంటి ఆరోగ్యానికి తక్కువ అందుబాటు ఉన్న దేశంలో, పిరమిడ్ నమూనా అవసరం అత్యధికం ఉన్నచోటికి దగ్గరగా కంటి సంరక్షణను తీసుకువెళుతుంది.

పిరమిడ్ పునాదిలో దాదాపు 5000 మంది ప్రజలకు ప్రాథమిక పరీక్ష చేసే 'దృష్టి సంరక్షకులు' ఉంటారు. కంటి సంరక్షణ అవసరమున్నవారిని దృష్టి కేంద్రాలకు రెఫర్ చేస్తారు. 'దృష్టి కేంద్రాలు' దాదాపు 50,000 మంది ప్రజలకు ప్రాథమిక కంటి సంరక్షణా సేవలను అందిస్తాయి, కళ్ళద్దాలు పంపిణీ చేస్తాయి. 10 దృష్టి కేంద్రాల సమూహం దాదాపు 5 లక్షలమంది ప్రజలకు సేవనందిస్తూ ఒక ద్వితీయశ్రేణి కేంద్రానికి అనుసంధానించబడతాయి. ప్రస్తుతం 26 ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రాలు ఒక కంటి డాక్టర్, ప్రాథమిక శస్త్రచికిత్స సంరక్షణకు, మరికొన్ని స్థానాలలో, కార్నియా మార్పిడివంటి క్లిష్టమైన సంరక్షణ అందిస్తున్నాయి. నాలుగు తృతీయ శ్రేణి కేంద్రాలు (భువనేశ్వర్, విజయవాడ, విశాఖపట్నం, కడప) మరియు హైదరాబాదులోని అత్యాధునిక తృతీయ శ్రేణి కేంద్రం (ప్రధాన కార్యాలయం) పునరుద్ధరించలేని అంధత్వమున్న వారికి పునరావాస సౌకర్యాలతో సహా ఇతర ప్రత్యేక సేవలతో పిరమిడ్ కు మద్దతునిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్, సేవా ఫౌండేషన్, మిషన్ ఫర్ విజన్ వంటి అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు నివారించగల దృష్టిలోపాన్ని ఎదుర్కొనడానికి ఒక పరిష్కారంగా తమ వ్యవస్థలలో ఈ నమూనాను స్వీకరించారు, ప్రచారం చేసారు. ఎల్విపిఇఐ నమూనా తరహాలో దేశమంతటా భారత ప్రభుత్వం 20,000 దృష్టి కేంద్రాలను స్థాపించాలని యోచిస్తున్నది. మరింత సమాచారానికి www.lvpei.org సందర్శించండి.



IN THE COURT OF THE HON'BLE IV ADDL SENIOR CIVIL JUDGE
R.R.DISTRICT : AT L.B.NAGAR
O.S. NO. 266 OF 2024

Between:
**1. Deekshitula Varalaxmi,** W/o. Late Deekshitula Ramchander, Aged about 54 yrs., Occ: House hold
**2. Deekshitula Mahender,** S/o. Late Ramchander, aged about 31 yrs., Occ: Pvt. Employee,
**3. Deekshitula Ravinder,** S/o. Late Ramchander, Aged about : 28 years , Occ: Pvt Employee residents of H.No. 9-4-32, Mahankali Thota, Champapet, Saroornagar, R.R.District , Hyd. ....PLAINTIFFS

AND

**1. The Tahasildar(MRO),** Balapur Mandal Office, Balapur Mandal, R.R.District
**2. N.Narsing Rao,** S/o N.V.Jangaiah Aged about 56years , Occ: Business, R/o. 9-4-38, Champapet, Mahankalamma Totta , Saoornagar R.R.District -500079
**3. All Concerned** ...DEFENDANTS

**NOTICE**

Please take notice that the above plaintiffs filed above case for declare them as legal heirs **LATE DEEKSHITULA RAMCHANDER** and the said case is posted to **26-07-2024** for your appearance and filing counter before the Hon'ble **IV Addl Senior Civil Judge : R.R.District at L.B.Nagar,** Hyderabad , Date:- **26-07-2024** at 10-30 A.M. either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date and time ,the matter will be heard exparty .

**SCHEDULE OF PROPERTY I**

All that plots bearing plot No.368 east part, admeasuring **100** Sq.Yds, Sy.No.837 situated at Nadergul village, Balapur Ranga Reddy District and bounded by: **NORTH** : 40'wide road; **SOUTH**: Plot No.369, **EAST** : 25'wide road; WEST : Plot No. 368 west Part

**SCHEDULE OF PROPERTY II**

All that the plot bearing plot No.49, admeasuring **200** Sq.Yds, Sy.No.799 &800 situated at Nadergul village, Balapur Ranga Reddy District and bounded by: **NORTH**: Plot No.47, **SOUTH**: 25'wide road; **EAST** : Plot No. 48, **WEST** : Plot No.50.

**SCHEDULE OF PROPERTY III**

All that the plot bearing plot No.1, admeasuring **129** Sq.Yds, Sy.No.289/ఆ and 290ఆ, situated at Nadergul village, Balapur Ranga Reddy District and bounded by: **NORTH**: Plot No.2, **SOUTH** : Plot No.10, **EAST** : 25'wide road, **WEST**: Plotted area.

**SCHEDULE OF PROPERTY IV**

All that the plot bearing plot No.368 west part, admeasuring **100** Sq.Yds, Sy.No.837,situated at Nadergul village, Balapur Ranga Reddy District and bounded by: **NORTH**: 40'wide road, **SOUTH**:Plot No.369, **EAST**: Plot No. 368 East part, **WEST** : Plot No. 367.

**SCHEDULE OF PROPERTY V**

All that the plots bearing plot No.254/4 , admeasuring **355** Sq.Yds, Sy.No. 794, 795, 796, 803, 804, 807, 793 and 805 situated at Nadergul Village, Balapur Ranga Reddy District and bounded by: **NORTH** : 25'wide road, **SOUTH** : Plot No.254/3, **EAST** : Plot No. 239/4, **WEST** : 25'wide road.

**SCHEDULE OF PROPERTY VI**

All that the plots bearing plot No.43, admeasuring **183** Sq.Yds, Sy.No. 112, 113,130 and 133 situated at Jillalguda Village, Balapur Mandal R.R.District and bounded by: **NORTH** : Plot No. 44 and 43 part, **SOUTH**:Plot No.42, **EAST**: 25'wide road, **WEST**: Plot No. 38.

//BY ORDER OF THE COURT//
By **D.JAGADEESH GOUD, M.YUGANDER REDDY,** Advocates, Badangpet (V),Balapur (M), R.R.District-058. **Cell No. 7416500026**

కాప్రా,మేజర్ న్యూస్..కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి అద్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చర్లపల్లి డివిజన్ కార్పోరేటర్ బోంతు శ్రీదేవి యాదవ్ పాల్గోన్ని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,పోచయ్య గౌడ్,వెంకట్ రెడ్డి,సీతారాంరెడ్డి,పత్రికుమార్,కృాఎష్ణారెడ్డి,డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE
-CUM-XIV METROPOLITAN MAGISTRATE
RANGA REDDY DISTRICT
AT:: HAYATHNAGAR

O.S.No. 441 OF 2024
BETWEEN:
1. Yeshala Sarala and 3 Others ... Plaintiffs
AND
1. The Tahsildar, Abdullapurmet Mandal, Rang Reddy District, And Another. … Defendants
To,
All Concerned …Defendant No.2

Please take notice that the above-named Plaintiffs have filed the above Suit against the Defendants for declaration to declare the Plaintiffs are the Legal heirs and successors Late Sri. Yeshala Shekar in respect of the Suit Schedule Property mentioned hereunder and the same is posted to 19-07-2024 for the objections of the Defendant No. 2. If any perosn or persons have any objection, right claim, title or interest over the Suit Schedule Property on behalf of the Defendant No. 2 may appear before the above mentioned Hon'ble Court on 19-07-2024 at 10.30 A.M. through person or their Advocate, otherwise the Hon'ble Court may be pleased to pass an appropriate order in the above case.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of open land bearing Plot No. 264 Middel Part, Admeasuring 141.5 Sq. Yards or 118.31Sq. Mtrs., in Survey Nos. 34, 35, 44, 45, 47, 48, 49 and 50, Situated at A. V. Nagar-1 of Turkayamjal Village, Hayathangar Revenue Mandal, Ranga Reddy District. Under SRO Vanasthalipuram, Ranga Reddy District, which is bounded by;NORTH: Plot No. 264, Northern Part;SOUTH: Plot No.264 Southern Part;EAST: Plot No. 300;WEST: 30' f.t., Wide Road:

BY ORDER OF THE HON'BLE COURT
M/s. SESHAGIRI RAO YALAMANCHILI, Advocate
# Plot No. 143, SBH Colony, Venture-2, L.B. Nagar, Hydeabad, T.S. 500074, Cell Nos.70135 23125.Counsel for Plaintiffs.

## కొత్త శ్రేణి కెఎఫ్‌సి రోల్స్‌తో ఎప్పుడైనా ఎక్కడైనా స్నాక్ చేయండి

**థాయ్ స్పైసీ, కొరియన్ టాంగీ, అమెరికన్ నాష్విల్లే, ఇండియన్ తందూరీ, ఇండియన్ స్పైసీ వెజ్ తో సహా 5 అద్భుతమైన రుచుల నుండి ఎంచుకోండి**




హైదరాబాద్,మేజర్ న్యూస్: ఎక్కడైనా,ఎప్పుడైనా ఆకలి అనిపించవచ్చు.ఈ సమ యాల్లో ఏమి తినాలో తరచుగా గందరగోళం ఉం టుంది. దీనికి సరైన పరిష్కారాన్ని అందిస్తోంది కొత్త శ్రేణి కెఎఫ్సి రోల్స్. ఈ రుచికరమైన ప్రత్యేకమైన రోల్స్ ని "కహిన్ భీ ఖావో".మీరు ఎక్కడ ఉన్నా లేదా రోజులో ఏ సమయంలో ఉన్నా, థాయ్ స్పైసీ, కొరియన్ టాంగీ, అమెరికన్ నాష్విల్లే, ఇండియన్ తందూరీ, ఇండియన్ స్పైసీ వెజ్ తో సహా 5 ఉత్తేజకరమైన రుచుల శ్రేణి నుండి ఎంచుకోండి.తాజా మెనూ ఆఫర్లు నమ్మశక్యం కాని ధర రూ.99 మాత్రమే. వినియోగదారులు కేవలం రూ.99 తో కొత్త కెఎఫ్సి రోల్స్ లో దేనినైనా ఎంచుకోవచ్చు.క్లాసిక్ అమెరికన్ నాష్విల్లే రోల్ ఒక క్రంచీ చికెన్ ఫిల్లెట్, ఉల్లిపాయలు స్పైసీ వెల్లుల్లి నాష్విల్లే చిల్లీ పెప్పర్ సాస్లను వెచ్చని, పొరలుగా ఉన్న పరాఠాలో చుట్టి తీసుకువస్తుంది, థాయ్ స్పైసీ రోల్ జ్యూసీ చికెన్ను కూరగాయలతో మిళితం చేస్తుంది, థాయ్ శ్రీరాచా డైనమైట్ సాస్లతో అగ్రస్థానంలో ఉంటుంది. కొత్త భిన్నమైన రుచులను వెతుకుతున్నట్లయితే, కిమ్చి వంటి కొరియన్ రుచులను కెఎఫ్సి యొక్క మంచి రుచితో మిళితం చేసే కొరియన్ టాంగీ రోల్ను పట్టుకోండి. ఇంటికి కాస్త దగ్గరగా ఉండే ఆ రుచుల కోసం ఇండియన్ తందూరీ రోల్, ఇండియన్ స్పైసీ వెజ్ రోల్ ఉన్నాయి. ఇప్పుడు ఆకలి అనిపించేసేటప్పుడు మరింత గందరగోళం లేదు,కొత్త కెఎఫ్సి రోల్స్ శ్రేణితో తిరగండి. డైన్-ఇన్ టేక్‌అవే కోసం అన్ని కే ఎఫ్సి రెస్టారెంట్లలో ఆర్డర్ చేయడం ద్వారా ఆనందించండి, సరికొత్త సౌకర్యవంతమైన కే ఎఫ్ సి యాప్ ద్వారా లేదా వెబ్ సైట్ (https://online.kfc.co.in%/లో

# లింకు రోడ్ల ద్వారా ట్రాఫిక్ సమస్యను తగ్గించవచ్చు : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : లింకు రోడ్ల ద్వారా ట్రాఫిక్ సమస్యను తగ్గించవచ్చునని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 126 జగద్గిరి గుట్ట డివిజన్ పరిధి భూదేవి హిల్స్ లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు భూదేవి హిల్స్ హై టెన్షన్ లైన్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా భూదేవి హిల్స్, లెనిన్ నగర్ లలో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ పనులు, విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులను చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రజలకు భూదేవి హిల్స్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా కూకట్ పల్లికి వెళ్లే రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులు వెంటనే వ్యయ ప్రణాళికలు రూపొందించి వీలైనంత త్వరగా పనులను చేపట్టి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అలాగే కాలనీలోనీ విద్యుత్ లైన్ మరమ్మత్తు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఎత్తరి మారయ్య, విఠల్ ముదిరాజ్, కృష్ణ, సోమయ్య, కె.వి.రాజు, అయోధ్య, యువ నాయకులు జైహింద్, తారా సింగ్, దాసు, మల్లాచారి, త్రివేణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క నిమిషంలో జీవితం ఏమి మారదు కానీ ఆ నిమిషం తీసుకున్న నిర్ణయం జీవితాన్ని మారుస్తుంది –జి. శంకర్ రాజు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈ రోజు జి. శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో సి.టి.సి. బేగంపేట పోలీస్ ట్రైనీ విద్యార్థులకు మరియు వారి సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. సిగ్నల్ పడ్డప్పుడు ఆగే ఓపిక కూడా కొందరు వాహనదారులకు లేకుండా పోతుండటం బాధాకరం. తొందరగా వెళ్లాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణం. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023 లో 65,413 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయి. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారు అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారు గతంలో లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 500 మాత్రమే జరిమానా ఉండేది, ఇప్పుడు అది రూ. 5000 వరకు విధించవచ్చు మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని చెప్పారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. ద్విచక్ర వాహనంపై



ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1,200 వరకు జరిమానా విధిస్తారు మరియు మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ అవుతుంది. అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే థిస్. 1700 జరిమానా విధిస్తారు అని చెప్పారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమములో సుమారు 300 మంది పోలీస్ ట్రైనీ విద్యార్థులు మరియు శ్రీ. శ్రీనివాస్ నాయుడు, ఏసీబీ. సీటీసీ బేగంపేట కేవెల్ నాయుడు ఆర్ ఐ. వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 7,2024 ను మాదిగ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకోవాళి

ఆల్వాల్, మేజర్ న్యూస్ : మాదిగ పోరాటం సమితి ఏర్పడిన తేది 07-07-24 ని మాదిగ అమరవీరుల దినంగా జరుపుకోవాలని మాదిగ రేజర్వేషన్ పోరాట సమితిఅధ్యక్షులు ఏర్పడి 30 సలు అవుతున్న సందర్భంగా ప్రతి సము మాదిగ అమర వీరుల సస్మరణ దినంగా పాటించాలని ఇటుక రాజు మాదిగ,టి,ఎమ్,ఆర్, పి,యస్. వ్యవస్తాపక అద్యక్షులు. జన్ను కనకరాజు మాదిగ,వ్యవస్తాపక అద్యక్షులు,టి,యమ్,ఎచ్,డి,శ్రీచింత లరాజలింగం,రాష్ట్ర అద్యక్షులు,ఎస్సీ 57 ఉప కులాల ఐక్య వేదిక పిలువునిచ్చారు. వీరి ,ఆద్వర్య లో డాబి.ఆర్. అంబేద్కర్ విగ్రహనికి పూల దండలు వేసి అమరులకు ఘనమైన నివాళులు హర్పి చారు, పైన పేర్కోన్న 3 సంఘాలకు అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,ప్రదాన కార్యదర్శి శ్రీ.సి.యల్. యాదగిరి గారు సంఘీబావ తేలు వుతు మీరు చేసే ఉద్యమాలకు మా సంఘం మద్దతు ఎప్పుడు ఉంటుం దాని తేలిపారు. ఈ సందర్భంగా పై సంఘులు చేసిన డిమాండ్స్:-1)ఎస్టీ వర్గీకరణ కోసం మరియు ఎస్సీ,ఎస్టీ, బీసి,వర్గాల హక్కులకోస గత 30 స లు గా అనేక రకమైన పోరాటా లు చేసి జాతి హక్కుల కోరకు అమ రులైన మాదిగ ఉద్యమకారులను గుర్తించి ప్రతి అమరుల కుటుంబాల కు 250 గజాల స్తలాన్ని ఈ ప్రభుత్వ ము కేటాయించాలని మనవి చేసు కుంటున్నాము. (2) మాదిగ జాతి అమరుల కుటుంబాలకు 20 లక్షల ఆర్దిక సహకారం అందిచాలని ప్రభుత్వాని కోరు తున్నాము. (3) మాదిగ జాతి అమరుల కుటుంబాల ను గుర్తిచి కుటుంబలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.(4) మా దిగ జాతి అమరుల కుటుంబలకు హేల్త్ కార్డులు జారీ చేయాలి.(5) కాం గ్రేస్ ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రేడ్డి గారు ఇచ్చిన హామీ ప్రకారంగా దళి తులకు 12 లక్షల డాబి.ఆర్.అంబే ద్కర్ అభయ హస్తం పథక ద్వార ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా.(6) యస్సీ ల ఎ.బి.సి.డి.వర్గీకరణ పార్లమెంట్ లో చట్ట బద్దత కల్పిచడానికి నేషనల్ కాంగ్రేస్ పార్టీ మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ.రేవంత్ రేడ్డి గారు తక్షణమే చర్య తీసుకోని మాదిగ జాతి అమ రుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాల ని కోరుతున్నా.(7)తేలంగాణ కాంగ్రే స్ ప్రభుత్వ మాదిగ మరియు ఉప కులాలకు 4 మంత్రి పదవులను కేటా యించాలని డిమాండ్ చే స్తున్నాము.(8) తేలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మాదిగ జనాభా నిష్పత్తి ప్రకారం నామినేటేడ్ పదవులను కేటాయిం చాలని కోరుతున్నాము.(9) రాష్ట్రం లో మున్సిపాలిటి పారిశుద్ద కార్మికుల ను, ప్రభుత్వ ఉద్యోగులుగా నియ మించాలి.(10) 2009 విద్యా హక్కు చట్టాన్ని వేంటనే అమలు చేయాలి.

## మహిళా సాధికారతతోనే దేశ పురోభివృద్ధి : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద★



కొంపల్లి మేజర్ న్యూస్ : మహిళా సాధికారతతోనే దేశ పురోభివృఎద్ధి సాధిస్తోందని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద పేర్కొన్నారు. సోమవారం 129 సూరారం డివిజన్ అంబేద్కర్ ఎస్సీ మహిళా కమ్యూనిటీ హాల్ భవనం నందు స్వయం శక్తి గాజులరామారం పట్టణ మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే అటు దేశం, ఇటు కుటుంబం పురోగతి సాధిస్తుందన్నారు. అంతేకాక మహిళలంతా ఐకమత్యంగా ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేస్తూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఎర్వ శంకరయ్య, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు భాస్కర్, మద్దెల సత్యనారాయణ, ప్రశాంత్, మహిళా సంఘం నాయకురాలు దేవ కరుణ, సంధ్య, షబానా, భ్రమరాంబ, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి ప్రభుత్వ పార్క్ స్థలాన్ని కాపాడండి

## ఆల్వాల్ మున్సిపల్ డిసికి వినతిపత్రం అందజేసిన కాశిపురం కాలనీ వాసులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి లో భాగంగా సోమవారం నాలుగు ఫిర్యాదులు అందాయని, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. 133 మచ్చ బొల్లారం డివిజన్ కాలనీల జేఏసీ చైర్మన్ మన్మథ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రంలో అందజేశారు. కాశిపురం లోని ప్రభుత్వ భూమిని( పార్కు) ను భూ కబ్జాదారులు రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రయత్నాలు జరుగుతున్నా యని, ప్రభుత్వ పార్కును కబ్జాదారులనుండి కాపాడండి.అంటూ డి. సి. కీ వినతి పత్రం కాశివురం కాలనీ వాసులు అందజేశారు.ఇట్టి భూమిని తమ పేరా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని,రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ కాకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని జిహెచ్ఎంసి వారు అభివృఎద్ధిపరిచి,పార్కును కాలనీ వారికి అందుబాటులో తేవాలని వారు వినతి పత్రం అందజేశారు. సెయింట్ మైకేల్ స్కూల్ వద్ద స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు ఒకేసారి జమ కావడంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఆర్ కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, నవీన్ కుమార్, బుచ్చిరెడ్డి, మోహన్రావు ,తిరుపతిరెడ్డి, విష్ణు, రెహమాన్, రమేష్ రావు, తేజ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించే నేత డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేసిన వ్యక్తి వైఎస్సార్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించే నేత అని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 75వ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిగా బస్టాండ్ (అభయ ఆంజనేయస్వామి దేవాలయం) నందు, రాజీవ్ గృఎహకల్ప, ప్రగతినగర్ పలు ప్రాంతాలలో రాజశేఖర్ రెడ్డికి కొలన్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త భాష్యం చెబుతూ.. అభివృఎద్ధిని పరుగులు పెట్టించిన నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, కొలన్ జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృఎష్ణంరాజు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, పరమ రాజు, లింగాల గంగాధర్, కొలన్ లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, రాము యాదవ్, ప్రవీణ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, రామచంద్రనాయక్, ప్రభాకర్ రెడ్డి, బాలకృఎష్ణ, లక్ష్మణ్, క్రాంతి, బిక్షపతి, రమేష్, శ్రీనివాసరాజు (మీసాల రాజు), మనీష్ రెడ్డి తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీఅయ్యప్పస్వామి ఆలయ 9వ వార్షికోత్సవం

★ఆలయ చైర్మన్ , డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు ★అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్, డిప్యూటీ మేయర్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని అయ్యప్ప కాలనీలో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ 9వ వార్శికోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయంలో వేదపండితులు వినాయకుడికి, సుబ్రహ్మణ్య స్వామికి పూజలు చేసి గణపతి హోమం, కలుసా పూజ అనంతరం శ్రీఅయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేస్తూ ఆనందమానందమాయే....అయ్యప్పఅభిషేకమాయే అంటూ శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. 18 మెట్లపై పూలు, పండ్లతో అందంగా అలంకరించి పడిపూజను వైభవంగా జరిపారు. ఆలయ చైర్మన్ , డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈపడిపూజ మహోత్సవంలో పట్టణ మేయర్ దొంతగాని శాంతికోటేష్గౌడ్, కార్పోరేటర్లు పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేయర్ శాంతిగౌడ్కు డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సతీమణి రెడ్డిశెట్టి నాగరాణి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్, మేయర్లు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు జమాల్పూర్ నవీన్, గొడుగు వేణు, ఎడ్ల శ్రీనివాస్రెడ్డి, కుతాడి సాయికుమార్, పల్లపు రవి, బింగి లావణ్యసతీష్ గౌడ్, బల్లి రోజా శ్రీనివాస్, శారధమనోధర్రెడ్డి, గుండ్రాతి లక్ష్మికృష్ణగౌడ్, ఆలయ కమిటి సభ్యులు, నాయకులు సింగన్న బాలరాజ్పటేల్, బూడిద వెంకటేష్, కోట శ్రీనాథ్, చెన్నారెడ్డి, సంతోష్, సుధాకర్గౌడ్, పూజారి రాజు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

# హిమాయత్ నగర్‌లో ఆటో డ్రైవర్ల ఆందోళన

▶▶ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరంతర ఆందోళనలు ▶▶ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

▶▶ ఏఐటీయూసీ తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం హెచ్చరిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సుదీర్ఘకాలం పెండింగ్ లోఉన్న ఆటో డ్రైవర్ల సమస్యల పరిస్కారం, ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చితామని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరంతర ఆందోళనలు చేపట్టి, ఆటోలతో రహదారులను దిగ్బంధనం చేస్తామని ఏఐటీయూసీ తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం హెచ్చరించారు. న్యాయమైన ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ వందలాదిమంది ఆటో డ్రైవర్లతో సోమవారం హిమాయత్ నగర్, వై జంక్షన్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించింది. ఎర్ర జండాలు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఆటో కార్మికులు దగ్ధం చేసారు. ఈ సందర్భంగా బి. వెంకటేశం మాట్లాడుతూ... 2013 సంవత్సరం నుండి నేటివరకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వందశాతం పెరిగినా, ప్రభుత్వాలు ఒక్కసారి కూడా ఆటో మీటర్ చార్జీలు పెంచలేదని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరునెలలు గడుస్తున్నా ఆటో డ్రైవర్ల సమస్యల పరిస్కారం కోసం కృషి చేయడంలేదని విమర్శించారు. పాలకులు మారుతున్న ఆటో డ్రైవర్ల తలరాతలు మారడంలేదని అన్నారు. ఆర్టీఏ, ట్రాఫిక్ అధికారుల వేధింపులు, జరిమానాలు, పెట్రో మంటలు, మరమ్మతులు, ఫైనాన్స్ వ్యాపారుల ఒత్తిళ్లు, కుటుంబ భారం తో సతమతమౌతూ జీవితాలు వెళ్లదీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తక్షణమే ఆటో మీటర్ చార్జీలు పెంచి, వారి సంక్షేమానికి ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేల చొప్పున ఆర్థిక సాయం చేయాలనీ చెప్పారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లు ను ఆదుకోవాలని బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు. ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ... వాహన రంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, ఆటో మోటర్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ఆటో కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలన్నారు. కొత్త ఆటో పర్మిట్లు జారీచేయాలని విజ్ఞప్తి చేసారు. యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జంగయ్య మాట్లాడుతూ.. కష్టాలతో సహజీవనం చేస్తున్న ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో భరోసా ఇచ్చిందని తెలిపారు . కాని ఇప్పటివరకు అమలుకు నోచుకోకపోవడం బాధాకరమనీ అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొంరెల్లి బాబు, నేతలు ఏ. బిక్షపతి యాదవ్, ఎండి. ఒమేర్ ఖాన్, ఎస్కె. లతీఫ్, జి. మల్లేష్, అశోక్, భాస్కర్, రవి, ఘనీ బాబు, నర్సి రెడ్డి, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు,కమ్మవారి సేవ సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు, సివిఆర్ ఛానల్ అధినేత చలసాని వెంకటేశ్వరరావు ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టి హైదరాబాద్ రావడంతో ఆయన్ను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నాల్గవ సారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలిశామని తెలిపారు.అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధులు పంపే సిఫార్స్ లేఖలను పరిగణలోకి తీసుకొని ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని, గత కొన్ని నెలలుగా తిరుపతి దర్శనాలు రద్దు చేయడం జరిగిందని , దీనిని తిరిగి పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబును కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన చంద్రబాబు నాయుడు భక్తుల సౌకర్యార్థం త్వరలోనే పునరుద్ధరిస్తామని తెలిపారన్నారు .ఈ కార్యక్రమంలో చపరాల శ్రీనివాస దాస్ , అడుసుమిల్లి వెంకటేశ్వర రావు,పాతూరి వెంకట్ రావు, తాళ్లూరి చంద్రమౌళి, పొట్లూరి పాండు రంగారావు ,నాగభూషణం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పూజారి సోమయ్యకు ఘనంగా జన్మదిన వేడుకలు

**అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి పూజారి సోమయ్యకు బర్త్ డే విషెస్**





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆర్గనైజర్స్ దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం ఆధ్వర్యంలో పూజారి సోమయ్య పుట్టినరోజు వేడుకలు తన స్వగృహంలో మిత్రులందరి సమక్షంలో శాలువాగప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతి మిత్రులు పేరు పేరునా సోమయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూజారి సోమయ్య మాట్లాడుతూ... తన పుట్టినరోజు గుర్తుంచుకొని మా ఇంటికి వచ్చి పుట్టినరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మిత్రులందరికీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన మిత్రులు నక్క రమేష్ ,వెంకటేశ్వర్లు పయ్యావుల సత్తయ్య ,ఆర్టీసీ రాములు, దేవరుప్పల బాలకృష్ణ , దేవరపల్లి కుమార్, మల్లేష్ గౌడ్ ,తండు అంజయ్య గౌడ్ , దయానంద్, హంశరాం, దేవరుప్పుల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి అందజేత



కాప్రా,మేజర్ న్యూస్ : షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వేంకటేశ్వర్ నగర్ అధ్వర్యంలో శేషసాయి కెమికల్స్ వారి సహాకారంతో సోమవారం మల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్త కాలు,స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందించడంతో సహకారం అందించిన శేషసాయి కెమికల్స్ యాజమాన్యానికి ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నాథం చారి,ప్రదాన కార్యదర్శి రాజారావు,కోశాదికారి వీరభద్రరావు, ఉపాధ్యక్షులు రమణ,సహాయకార్యదర్శి సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి నాగయ్య, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారావు, ఉపాద్యాయులు గౌరయ్య, విద్యార్థిని,విద్యార్థులు పాల్గోన్నారు.

## కనుల పండువగా శ్రీ వారాహీ దేవి నవరాత్రులు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆర్కే పురం లోని కుర్తాళం పీఠ శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి మందిరములో , శ్రీ వారాహి దేవి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు. కుంకుమార్చనలు మరియు పారాయణలో మహిళలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. ఎమ్మెల్సి వాణి దేవి చైతన్యపురి ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వాణి దేవి మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు కుటుంబానికి కుర్తాళం పీఠంతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. పీఠాధిపతులు జగద్గురు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి వారు, మహా మంత్రస్వరూపులని , నేటితరం నడిచే దైవమని తెలిపారు. ప్రత్యంగిరా అమ్మవారు , శ్రీవారాహి దేవి చాలా శక్తి దేవతలని వారు తెలిపారు.ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ వారికి అమ్మవారి జ్ఞాపకం అందజేశారు కార్యక్రమంలో శ్రీరామ కృష్ణాపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, వెంకటేశ్వర్లు , విఠల్ శర్మ ,సాయి కుమార్ శర్మ ,,అరుణ తదితరులు పాల్గొన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు , పోలీస్ అధికారులు అన్ని జాగ్రత్తలను తీసుకుంటున్నారు..

## ఘనంగా మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు లోక్‌దళ్ నివాళి

సోషలిస్ట్ నాయకులు, భారత మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా. భారత జాతీయ లోక్ దళ్. జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు.పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనకార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సామాన్య మధ్య తరగతి కుటుంబం లో జన్మించిన చంద్రశేఖర్ స్వతంత్ర భారత పోరాటంలో విశేషమయిన పోరాటాలకు నాయకత్వ వహించి, ఆనాడు కాంగ్రెసేతర పార్టీలను ఏక తాటి పయికి తీసుకు వొచ్చిన అపర చాణక్యుడు, జనతా పార్టీ అధ్యక్షులు గా ప్రజల మన్ననలను పొందిన నాయకుడుచంద్ర శేఖర్ అని కొనియాడారు. కార్యక్రమం లోనాయకులు తెలుకంటీ వెంకటేష్. ప్రసాద్. ఎం రెడ్డి, పండు, జయంత్, వీర బాబు తదితరులు పాల్గొన్నారు.



దివంగత మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి75వ జయంతి సందర్భంగా కొత్తపేట చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధు సాగర్,నాగరాజు, విజయ్, జాంగిర్, శశి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

సూర్య

మంగళవారం
9 జూలై 2024

## పుస్తకం ఒక మంచి నేస్తం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : పుస్తకం ఒక మంచి నేస్తమని, పుస్తకం మూడక్షరాలే అయినా ఎంతో మంది కలలకు ఆధారం, సామాన్యుని ఆయుధం పుస్తకం అని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద పేర్కొన్నారు. సోమవారం 126 – జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్ లో నూతంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ నిర్మాణ దాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ దైనందిక జీవితంలో మానసిక ప్రశాంతతను పొందేందుకు మంచి పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, యేసురత్నం, ఇందిరా గౌడ్, విఠల్, బ్రహ్మనంద చారి, భద్రప్ప, జైహింద్ రాంబాబు, అనిల్, ఎస్ రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్.మహేందర్, స్వామి దాసు, ప్రభాకర్, నరేందర్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిరిడి హిల్స్ అధ్యక్షులు సిహెచ్.దాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి ఎం.శేషు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకం ఒక మంచి నేస్తం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ పుస్తకం ఒక మంచి నేస్తమని, పుస్తకం మూడక్షరాలే అయినా ఎంతో మంది కలలకు ఆధారం, సామాన్యుని ఆయుధం పుస్తకం అని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద పేర్కొన్నారు. సోమవారం 126 – జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్ లో నూతంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ నిర్మాణ దాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పా

## పోలీసుల అదుపులో ... గంజాయి సేవిస్తున్న యువకుడు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గంజాయి సేవిస్తున్న యువకున్ని బోరబండ పోలీసులు సోమవారం సాయంత్రం అదులోకి తీసుకున్నారు. ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్ తెలిపిన వివరాల మేరకు శ్రీరాంనగర్‌లోని ఫ్రైమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న మున్సిపల్ పార్క్‌లో యువకుడు గంజాయి సేవిస్తున్నాడు అన్న సమాచారం అందటంతో అక్కడికి చేరుకొని విచారించగా నగరంలోని చింతల్‌మెట్‌కి చెందిన ఆరిఫ్ అను 27 యేండ్ల యువకుడు వద్ద రెండు ప్యాకెట్లలో 14 గ్రాములకు పైగా గంజాయి, మత్తు కల్గించే కొన్ని మాత్రలు లభ్యమయ్యాయి. కేసు నమోదు చేసి ఆరిఫ్‌ను స్టేషన్‌కు తరలించడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఇన్స్‌పెక్టర్ వీరశేఖర్ మాట్లాడుతూ యువత ఆరోగ్యం, వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను సాధ్యమైనంత త్వరలో అరికట్టాలన్న ఉద్దేశంతో నిర్మానుష రోడ్లు అలాగే ఇలాంటి పార్క్‌లపై నిఘా పెట్టాము. రాత్రి సమయాల్లో ఇక్కడికి ఎవ్వరు రాకపోవడం, చెట్లు గుబురుగా పెరిగి ఉండటంతో ఇలాంటి వారికి అడ్డాగా మారుతున్నాయి. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ శాఖ సహకారంతో శ్రీరాంనగర్‌లోని రెండు పార్క్‌లలో పెరిగిన చెట్లను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గంజాయి పై నేటి వరకు 5 కేసులు నమోదు చేసి 10 మంది యువకులను అదులోకి తీసుకున్నట్లు తెలుపుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి ముత్తు పదర్థాలను సేవించడం, విక్రహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు లియాకత్ అలీ, సమాజిక సేవ నాయకుడు సయ్యద్ సద్దాం, కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ హుస్సేన్ ఇన్స్‌పెక్టర్ వీరశేఖర్‌ను కలిసి పార్క్‌ను శుభ్రం చేయించడంపై హర్షం వ్యక్తం చేసి కొంత కాలంగా ఈ పరిసర ప్రాంతాల్లో గంజాయి వాడుక ఎక్కువ శాతం నడుస్తుంది, మీరు వచ్చిన నాటి నుండి కొంత అదులోకి వచ్చినా ఇంకొంత నిఘా పెంచాల్సిన అవసరముందని విజ్ఞప్తి చేశారు. సెక్టార్ ఎస్సై మనోజ్ కుమార్, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్, టఫ్‌టివిని ప్రారంభించిన సీమా శ్రీనివాస్

ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ కార్ల ఫోరం చైర్మన్ సీమ శ్రీనివాస్ అల్వాల్ లో రాష్ట్ర కార్యాలయం, టఫ్ టీవీ ని సోమవారం ప్రారంభించారు ఉద్యమకారులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు 250 గజాల స్థలము ఇప్పిస్తానని వారికి గుర్తింవు కార్డులను సమాజంలో గుర్తింవు ఉండే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు, కానీ ఇంతవరకు దాని ఊసే లేదని తక్షణమే ఆ దిశ గా చర్యలు తీసుకోవాలని వారు పత్రిక ముఖంగా తెలియజేశారు ఉద్యమకారులకు వారి బాగోగులను చర్చించే విధంగా ఒక కార్యాలయం ఉండాలని టఫ్ టీవీ ద్వారా తమ తమ అభిప్రాయాలను తెలియజేసుకోవాలని అప్పుడే ఉద్యమకారుల కు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవచ్చని అభిప్రాయ పడ్డారు ఈ కార్యక్రమంలో 33 జిల్లాల పలువురు నాయకులు హాజరైనారు ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి వెంకటస్వామి ఫోరం మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ జయంతి ఉత్సవాలు

★తెలుగు నేలపై చెరగని జ్ఞాపకం : డివ్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా అందించిన సేవలు మరువలేనివని, తెలుగు నేలపై వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని జ్ఞాపకమని డివ్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతి నగర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, సభ్యుల ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ 75వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివ్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు విచ్చేసి దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వారిని మనసారా స్మరించుకుంటూ ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివ్యూటీ మేయర్ మాట్లాడుతూ డా. వైస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహ నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంబాశివా రెడ్డి, కుమార్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, వెంకటేష్ ( వైయస్), భాష్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ఏవి రెడ్డి, శేఖర్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం షాపూర్ నగర్ లోని వైయస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డిలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108 లాంటి గొప్ప పథకాలు రాజశేఖర్ రెడ్డి అమలు చేసి, పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్ దేనని గుర్తు చేసారు. వైయస్సార్ చేసిన మంచి పనులే ఆయనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపాయని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కృాఎషి చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సొంటిరెడ్డి వున్నారెడ్డి, లక్ష్మారెడ్డి, పాల కృాఎష్ణ, ఓరుగంటి క్రిష్టా గౌడ్, బుచ్చిరెడ్డి, బొబ్బ రంగారావు, కూన రఘు గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, ఏర్వ వెంకటరమణ, ఆర్.లక్ష్మి, బేకు శ్రీనివాస్, పందరి, శివ, గణేష్, లాయక్, శ్రీధర్ రెడ్డి, రషీద్, దుర్గా రావ్, కృాఎష్ణ యాదవ్, రషీద్ బేగ్, పూలమ్మ, శ్యామల, కుమ్మరి శంకర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రవి ముదిరాజ్‌ను సన్మానించిన మస్తాన్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రవి ముదిరాజ్ ను. కాంగ్రెస్ యువ నాయకుడు, విటీం ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్ రెడ్డి సన్మానించారు. తన కార్యాలయంలో రవి ముదిరాజ్ తో కేక్ కట్ చేయించారు. రవి ముదిరాజ్ మరిన్ని అత్యున్నత పదవులు నిర్వహించాలని ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డి ఆకాక్షించారు. అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొయినొద్దీన్, వైస్ ప్రెసిడెంట్ నర్సింహ యాదవ్, నాయకులు రాజా రెడ్డి, సుదాకర్ , ఆది నారాయణ, సతీష్ రెడ్డి, సత్య నారాయణ, అనిల్ లు రవి ముదిరాజ్ ను అభినందించారు.

## దార్శనికత ఉన్న నాయకుడు వైఎస్ఆర్ : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : దార్శనికత ఉన్న నాయకుడు వైఎస్ఆర్ అని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని నర్సారెడ్డి భూపతిరెడ్డి గుర్తుచేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం చౌరస్తాలో, కూకట్పల్లి నియోజకవర్గంలోని కేపిహెచ్బి టెంపల్ బస్ స్టాప్ లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## బాలల భరతనాట్య ప్రతిభ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ కనకదుర్గ నృత్యవిభావరి 42వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో భరతనాట్యప్రదర్శన సమ్మోహనంగా సాగింది. బాలల నృత్యప్రతిభ అబ్బురపరిచింది.

# దశలవారీగా శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.సోమవారం హుడా ట్రేడ్ సెంటర్ లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ౌ% డివిజన్ లోని అన్ని కాలనీలలో, బస్తీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా హుడా ట్రేడ్ సెంటర్ లోని సీసీ రోడ్డు ను ప్రారంభించామని తెలిపారు.హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయం అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయమని ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయానికి వస్తూ ఉంటారని వారందరి సౌకర్యార్థం,స్థానిక వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన సీసీ రోడ్డు ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అనంతరం తారనగర్ సాయిబాబా టెంపుల్ కల్వర్ట్ రోడ్డులో నీరు నిల్వకుండ మరమ్మతులు చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభింవ్వారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఇంజనీరింగ్ ఏఈ సునీల్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కృష్ణ రెడ్డి, పవన్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, నారాయణ, లక్ష్మణ్, సీత రామయ్య, బాలాద్రి, శర్మ, మల్లేష్, నిశాంత్, శ్రీలక్ష్మి, ప్రతాప్ రెడ్డి, కె పి రావు సంబంధిత జిహెచ్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

# రచయిత, కార్మిక నేత ఎండి హుస్సేన్‌ను వెంటనే విడుదల చేయాలి

## తెలంగాణ పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సింగరేణి కార్మిక సమాఖ్యలో కార్మిక నేతగా పనిచేసిన ఎండి హుస్సేన్ ను కిడ్నాప్ చేసిన పోలీసులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. సోమవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట లోని తన ఇంటి నుంచి ఇటువంటి సమాచారం లేకుండా తనను కిడ్నాప్ చేయడం బాధాకరమన్నారు. కార్మిక నేతగా పనిచేసిన అతను 15 సంవత్సరాలుగా వివాదాలకు దూరంగా పుస్తకాలను రాస్తూ ప్రశాంతంగా జీవనం గడుపుతున్నాడని అన్నారు. మఫ్టీలో వచ్చిన పోలీసులు ఎత్తుకెళ్లడంతో తనకు ప్రాణహాని ఉందని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటూనే మరోవైపు నియంతల పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. భేషరతుగా ఎండి హుస్సేన్ ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావు, మహిళా సమాఖ్య భవాని, విరసం రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భావన ఋషి నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి



కాప్రా.మేజర్ న్యూస్ :శ్రీ భావన ఋషి నివాసితుల సంక్షేమ సంఘం. పద్మశాలి టౌన్‌షిప్, కాప్రా, కాలనీ వాసుల నూతన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం బ్యాలెట్ విధానం ద్వారా ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా మాతూరు నరేంద్ర రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా నామాల సుగుణేష్, ఉపాధ్యక్షుడుగా కళ్ళెం రాము, కోశాధికారిగా సదానంద్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా భరత్ రాజ్, కార్యవర్గ సభ్యులుగా .లత,. ప్రసన్న కుమారి, పరమేష్, దీప ల ను ఎన్నుకున్నారు. ఎం కిషోర్ పై సుమారు 20 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి గెలుపొందారు. ఈ సందర్భంగా నూత ˇనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాతూరు నరేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామాల సుగుణేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మెర్సిడెస్ బెంజ్ హెచ్ 1 ని ఇండియాలో 2 వ త్రైమాసిక అమ్మకాల ప్రకటన




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మెర్సిడెస్ బెంజ్ దాని 'ఎన్నడూ చూడని హెచ్ 1' ని ఇండియా లో 2 వ త్రైమాసిక అమ్మకాలలో ప్రకటించింది. ఇది దాని 6 కొత్త లాంచ్ లను హెచ్ 2 2024 లో ప్రవేశపెట్టింది. బీ ఈ వి దాని విస్తరించిన పాదముద్ర ని 60% అమ్మకాల ఎదుగుదల ని 5% కన్నా ఎక్కువ లోతు తో హెచ్ 1 2024 అమ్మకాలలో కొనసాగించింది. ?మెర్సిడెస్ బెంజ్ కొత్త ఈ క్యూ ఏ 250౦ ని దాని ప్రపంచ బి ఈ వి యొక్క అత్యధిక అమ్మకాలతో లాంచ్ చేసింది. మెర్సిడెస్ బెంజ్ కొత్త ఈ క్యూ బి 350 4 ఎం ని 5 సీటర్ కాన్ఫిగరేషన్ లో భారత దేశంలో మొదటి సారు లాంచ్ చేసింది.ఈ క్యూ ఏ మరియు ఈ క్యూ బి 350 4 ఎం మెర్సిడెస్ బెంజ్ బ్యాటరీ ఎలెక్ట్రిక్ వెహికల్( బి ఈ వి) పోర్ట్ఫోలియో ని బలపరుస్తుంది."మెర్సిడెస్ బెంజ్ భరత మార్కెట్ లో దాని ఉత్పత్తుల మరియు సేవల మీద వినియోగదారులకు ఉన్న నమ్మకం వల్ల ఒక విలాసవంతమైన బ్రాండ్ గా నిలిచింది.కొత్త మరియు అప్డేట్ చేయబడిన ఉత్పత్తులు వినియోగదారుని అనుభవాన్ని రిటైల్, యాజమాన్య స్థాయిలో సులభతరం చేసాయి.ఇది సానుకూల వినియోగదారుల నమ్మకాలతో కలగలిసి ఉంది. ఇది మన అన్నాడు చెరగని హెచ్ 1 అమ్మకాల పనితీరు ని మెరుగుపరిచింది. ఈ రెండు బి ఈ వి ప్రమాణాలు బి ఈ వి యాజమాన్యాన్ని ఆకర్షణీయంగా. సౌకర్యంగా మరియు ఎక్కువ విలువని ని అందిస్తాయి.మా బీ ఈ బి రోడ్ మ్యాప్ అనేది ఇండియా కి ఒక గమ్యం వంటిది మరియు దీనిలో అతి విలువైన బి ఈ వి పోర్ట్ఫోలియో కూడా ఉంటుంది. ఇది ఈ క్యూ ఏ నుంచి మొదలవుతుంది. ఇది రాబోయే మ్యాబచ్ ఎస్ యు వి తో సంవత్సరం చివరకి ముగుస్తుంది."

# సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్. ఢిల్లీలో సౌరశక్తితో పనిచేసే ఈ.వి ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, ఈ .వి ఛార్జర్‌లు మరియు సోలార్ సొల్యూషన్‌ల తయారీలో అగ్రగామిగా ఉంది, భారత దేశం యొక్క అపెక్స్ సోలార్ ఆర్గనైజేషన్, నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఢిల్లీ యొక్క మొట్టమొదటి గ్రిడ్-కనెక్ట్ చేయబడిన సోలార్-పవర్డ్ ఈ .వి ఛార్జింగ్ కార్‌పోర్ట్‌ను ప్రారంభించింది. హౌజ్ ఖాస్ విలేజ్ పార్కింగ్ స్టేషన్‌లో పైలట్ ప్రాజెక్ట్‌గా స్థాపించబడిన ఈ సౌరశక్తితో పనిచేసే ఈ.వి ఛార్జింగ్ కార్‌పోర్ట్, స్థిరమైన శక్తి మరియు ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. కార్‌పోర్ట్‌ను స్థాపించడానికి ఉపయోగించే సోలార్ ప్యానెల్‌లు మరియు ఈ .వి ఛార్జర్‌లను సర్వోటెక్ తయారు చేసింది, రూపొందించింది మరియు ప్రారంభించింది. అదనంగా, కార్‌పోర్ట్ కోసం మొత్తం మౌలిక సదుపాయాల రూపకల్పన మరియు అమలుకు సర్వోటెక్ బాధ్యత వహిస్తుంది. శ్రీ రామన్ భాటియా (సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు ఏం .డి . అమర్జీత్ సింగ్ సమక్షంలో సౌరశక్తితో నడిచే ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఈ కార్యక్రమానికి భారతదేశం మరియు భూటాన్‌లోని జర్మన్ రాయబారి డాక్టర్ ఫిలిప్ అకెర్‌మాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. , యమునా పవర్ లిమిటెడ్) సి. ఈ.వో. చింతన్ షా, (ప్రిన్సిపల్ అడ్వైజర్, ఎన్.ఎస్. ఈ .ఎఫ్.ఐ మరియు ఎన్.ఎస్. ఈ . ఎఫ్.ఐ. సి . ఈ.వో (సి. ఈ .వో ) సుబ్రమణ్యం. ఈ కార్యక్రమం మరియు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ సహకారంతో నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( మరియు బుండెస్‌వర్‌బ్యాండ్ సోలార్ విస్ట్ మధ్య సహకారం. సౌరశక్తితో పనిచేసే %జుఎ% ఛార్జింగ్ కార్‌పోర్ట్ %ఖవూ% ప్రాజెక్ట్ ఫ్రేమ్‌వర్క్ క్రింద స్థాపించబడింది. బిజినెస్ ఆపరేటర్‌ల కోసం లాస్ట్-మైల్ డెలివరీ వాహనాలను ఎలక్ట్రిక్ ఫ్లీట్‌తో భర్తీ చేయాలనే లక్ష్యంతో కొత్త వ్యాపార నమూనాను పరిచయం చేసింది. ఈ సిస్టమ్ రెండు మరియు నాలుగు చక్రాల వాహనాలకు గంటలోపు వేగంగా ఛార్జింగ్‌ని అనుమతిస్తుంది, అంతర్-నగరం మరియు పరిమిత ప్రదేశాలలో సమర్థవంతమైన డెలివరీ సేవలను సులభతరం చేస్తుంది.

# కొండాపూర్ గీతాంజలి ది గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వనమహోత్సవ వేడుకలు





కొండాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం సందర్భంగా కొండాపూర్ గీతాంజలి ది గ్లోబల్ స్కూల్ లో వన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులు 'పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు " అంటూ పాఠశాల నుండి బయలు దేరి కొండాపూర్ పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ డివిఎన్ రావు ,ప్రిన్సిపాల్ నజ్మా జహార స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ మానవాళికి అటవీ సంపద ఎంతో అవసరం వుందని వృక్షో రక్షిత రక్షిత: మొక్కలను పెట్టి మనం వాటిని సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని అన్నారు. దీంతో ఆరోగ్యం బాగావుండాలంటే మొక్కలకు ఎంతో ప్రాధాన్యత వుందని, ప్రతి ఒక్కరూ కూడా తన ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ ఆర్ట్స్ 'బోనాల జాతర'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలంగాణ బోనాల జాతర సాంస్కృతిక వేడుకను రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వైభవంగా నిర్వహించింది.వ్యవస్థాపక అధ్యక్షురాలు లలితారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కవిత, శ్వేతప్రియ, కరుణశ్రీ, దుర్గాభవాని, నవీన్,సంపత్, సంజయ్,కనకదుర్గ, విష్ణుప్రియ, డా.రమాదేవి, విజయలక్ష్మి, లక్ష్మీసుచరిత, రుక్మిణి పద్మావతి,సింధూరి దేవి, సౌమ్య, సరితాప్రవీణ్, వెంకటదుర్గ -నృత్యగురువులను, వారి శిష్యులను సత్కరించారు. బాలల సాంస్కృతిక ప్రదర్శన విశేషంగా అలరించింది.రవీంద్రభారతిలో పండుగ శోభను తెచ్చింది.కోలేటి దామోదర్‌గుప్త (పోలీస్ హౌసింగ్‌బోర్డు పూర్వ ఛైర్మెన్) ముఖ్యఅతిథిగా విచ్చేసి బాలలను , గురువులను అభినందించారు. రాగిణి ,కరాటే కళ్యాణి ,దైవజ్ఞశర్మ,డా.ప్రసన్నారాణి అతిథులుగా పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ జయంతి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ కర్మన్ఘాట్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రాథమిక పాఠశాలలో స్కూల్ పిల్లలకు పండ్లు పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా వై ఎస్ ర్ సేవలను కొని ఆడారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయిలకొండ సునీల్ కుమార్, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏపూరి బద్రీనాథ్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి తోకటి కిరణ్ కుమార్ కసిరెడ్డి ప్రతాపరెడ్డి, ఎరుకల విశ్వనాథ్ గౌడ్ జంగయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ ఎల్బీనగర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ తిరుపతి పరమేశ్వర సాగర్ భార్గవ్ చారి రాయవరం యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారాం యాదవ్ కోయిలకొండ సాయినాథ్ మరియు మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

## అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి అధికారులకు సూచించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నగరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అడిషనల్ కమిషనర్ శ్రీవాత్సవ తో కలిసి నళిని పద్మావతి సత్యనారాయణ విజ్ఞప్తులను స్వీకరించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 9 విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికై పంపించడం జరిగింది.అందులో టౌన్ ప్లానింగ్, డ్రైన్, ఇతర అంశాల పై పిర్యాదులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 30 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 15, ట్రాన్స్ పోర్ట్ 1, రెవెన్యూ 5, సి.ఇ మెయింటెనెన్స్ 2, ఎఫ్.ఏ 2, ఎలక్షన్స్ 2, అడ్మినిస్ట్రేషన్ 2, లేక్స్ విభాగానికి ఒక 1 విన్నపం వచ్చాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 147 అర్జీలు వచ్చాయి. చార్మినార్ జోన్ లో 4 రాగా, సికింద్రా బాద్ జోన్ లో 18, కూకట్ పల్లి జోన్ లో 61, శేరిలింగంపల్లి జోన్ 51, ఖైరతాబాద్ జోన్ లో 1, ఎల్బీనగర్ జోన్ లో 12 విజ్ఞప్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్ర కాంత రెడ్డి, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, యస్ ఎన్ డి పి. సి ఈ కోటేశ్వర రావు, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమాలజీ డా. రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, టాక్స్ వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, డిప్యూటీ సి ఈ కె.ఎస్ రెడ్డి, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

# వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

## కాంగ్రెస్ నేతలు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, టి పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం లక్ష్మయ్య, వైఎస్ అభిమాన సంఘం నాయకులు వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు శివారెడ్డి, నారాయణరెడ్డి, కటిక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చల్లా మధుసూదన్ రెడ్డి, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, అరవింద్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ ల సారధ్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు గురించి కొనియాడారు. సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సంజీవరావు, మేకల మైఖేల్, సునీల్ యాదవ్, మేకల మైఖేల్, తమ్మినేని ప్రవీణ్, అబ్దుల్ బాకీ, పొడుగు అప్పారావు, పిడికిటి గోపాల్ చౌదరి, బొత్స మల్లేశ్వరరావు, మణి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న రోడ్లు : శ్రీనివాసులు



కొంపల్లి మేజర్ న్యూస్ : రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండుకుని, చెరువులను తలపిస్తున్నాయని, అస్తవ్యస్తంగా మారిన రోడ్లలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారని సత్వరమే రోడ్ల సమస్యకు పరిష్కారం చూపాలని శ్రీనివాసులు కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమములో డిప్యూటీ కమీషనర్ నర్సింలును సిపిఐ పార్టీ ఆద్వర్యంలో డివిజన్ పార్టీ నాయకులు శ్రీనివాసులు బస్తీ స్థానిక ప్రజలతో కలసి 127 రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గిరి నగర్ బస్తీలో పాడైనా రోడ్ల స్థానంలో కొత్తవి వేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైను వేసి రోడ్లు వేయకపోవడం వలన గుంతలు ఏర్పడి పూర్తిగా దెబ్బతిన్నదని, ఈ విషయాన్ని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకురవడం జరిగిందన్నారు. వర్షాకాలంలో రోడ్లన్నీ మురికి నీటితో చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, పాదచారులు, పిల్లలు నడవడానికి వీలులేకుండవున్నదని అన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించకుంటే జోనల్ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ నాయకులు స్థానికులతో కలసి పెద్దయెత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు యాదగిరి, బాలనరసాయా, స్థానికులు నరేందర్, శ్రీనివాస్, ఎల్లూబాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాణి-ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా సమస్యల పరిష్కారంకోసం జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి,ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 145 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. ప్రజల ఆర్జీల పరిష్కారంకోసం సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్,అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,జిల్లా అధికారులు,పలువురు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మల్‌రెడ్డి రాంరెడ్డి సోమవారం ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బి భవనంలో భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కిగౌడ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల ఐలయ్య లు పాల్గొని రాంరెడ్డిని సత్కరించారు. ఆర్ అండ్ బి ఇంజనీర్స్ మధుసూదన్‌రెడ్డి, మోహన్‌నాయక్, రాజేశ్వర్‌రెడ్డి తదితరుల సమక్షంలో రాంరెడ్డి నియామక పత్రంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ పేదల కోసం పరితపించి ప్రతి పేదోడి గుండెల్లో బ్రతికున్న అమరుడు డా. వై.యస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌లను ప్రకటించడం సగర్వంగా ఉందన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. ఈ పదవి ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, తెలంగాణ ప్రత్యేక తెలంగాణ ప్రధాత సోనియమ్మ, ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ, ఎఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షిలకు ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## భవిష్యత్ తరాల కోసం చెరువులను కాపాడాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భవిష్యత్ తరాల కోసం చెరువులను కాపాడు కోవలసిన అవసరం ఉందని నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని చెరువులు కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకు పోతున్నా యని.. కబ్జా నుండి విముక్తి కల్పించి చెరువులను కాపాడాలని నిజాంపేట బిజెపి అధ్యక్షుడు ఆకుల సతీష్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంటలు, చెరువులు జల సిరులకు నిలయాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రమోక్ అమలేశ్వరి, సెక్రటరీ అరుణ్ రావు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, ఓబీసీ మార్చా జిల్లా నాయకులు ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న మానసిక గణిత విశ్లేషణ పోటీ ప్రాడిజీ 24 విజేతలను ప్రకటించిన సిప్ అకాడమీ

★ప్రాంతీయ స్థాయిలో 2100 మంది విద్యార్థులతో పోటీపడిన ఛాంపియన్‌లుగా

నిలిచిన 16 మంది చిన్నారులు  ఇప్పుడు జాతీయ స్థాయిలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించడానికి అర్హత సాధించారు.



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మెరుపు వేగంతో గణితాన్ని యువ మనస్సులు జయించే ప్రత్యేకమైన గణిత పోటీ అయిన ప్రాడిజీ 24 నిర్వాహకులు దాని ఫలితాలను ప్రకటించారు. సోమవారం నగరంలో విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో అకాడమీ, ప్రాడిజీ 24 నిర్వాహకులు తెలంగాణ వ్యాప్తంగా 60 కేంద్రాల నుండి 2100 మంది పిల్లలతో పోటీపడి ఛాంపియన్ లుగా నిలిచిన 16 మంది ఛాంపియన్ల జాబితాను ప్రకటించారు. ఇప్పుడు వీరు ఈ ఏడాది చివరిలో జరిగే జాతీయ స్థాయి పోటీలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

వివిధ స్థాయిల ఈ ఛాంపియన్‌లు: శ్రేయాన్స్ నాయర్, లెవెల్ 1, సెయింట్ మైఖేల్స్ స్కూల్ నుండి 3వ తరగతి విద్యార్థి; హన్మకొండలోని సైన్ స్కూల్కు చెందిన టి. అనోన్య శ్రీ, 1బి స్థాయి, 4వ తరగతి విద్యార్థిని; సమన్వి గోసుల, అమృత విద్యాలయం నుండి లెవల్ 2వ , 4వ తరగతి విద్యార్థిని; . సాయి అవనీష్, లెవెల్ 2, పుల్లా రెడ్డి మెమోరియల్ స్కూల్ నుండి 7వ తరగతి విద్యార్థి బూమి రెడ్డి సాత్వేఖ్ రెడ్డి, లెవెల్ 3, ఎయిర్‌ఫోర్స్ హకీంపేటలో 3వ తరగతి విద్యార్థి; సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ 6వ తరగతి విద్యార్థి తోట అవనీష్ రెడ్డి, లెవెల్ 3బి; రుద్రంశ్ కొమ్మా, స్థాయి 4, జాన్సన్ గ్రామర్ స్కూల్ 4వ తరగతి విద్యార్థి; సయ్యద్ అబ్దుర్ రెహమాన్, స్థాయి 4, గీతాంజలి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థి; అన్విితి రెడ్డి, సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ నుండి 5వ తరగతి, 7వ తరగతి విద్యార్థి; అర్జా ప్రజ్ఞ, స్థాయి 6వ, అమృాఎత విద్యాలయం నుండి 7వ తరగతి విద్యార్థిని; మాసరపు కార్తికేయ, 7వ స్థాయి, శ్రీ చైతన్య పాఠశాల నుండి 7వ తరగతి విద్యార్థి ఎం. సాయి శివ హర్షిత్, 8వ స్థాయి, సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ 7వ తరగతి విద్యార్థి . గ్రాండ్ మాస్టర్ స్థాయి విజేతలు దిర్గ్ జైన్; సహస్ర మువ్వ, పి. సనా, ఎం. నిహాల్ చంద్. పిల్లల కోసం భారతదేశపు అతిపెద్ద నైపుణ్యాభివృద్ధి సంస్థ అకాడమీ ఈ పోటీని నిర్వహించింది.

# అమృత విశ్వవిద్యాలయం మొదటి దశ పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం 15 జూలై, 2024 ని చివరి తేదీగా  ప్రకటించింది.

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అమృత విశ్వ విద్యాపీఠం యూనివర్శిటీ, పరిశోధన, విద్యలో అత్యుత్తమంగా పేరుగాంచిన ప్రముఖ విద్యా సంస్థ, సానుకూల సామాజిక మార్పు కోసం సామాజిక ప్రభావం, ప్రపంచస్థాయి నాయకులను పెంపొందించడంపై దృష్టి పెడుతుంది. ది ఇంపాక్ట్ 2024 ర్యాంకింగ్స్ ప్రకారం, భారతదేశంలోని అగ్రశ్రేణి సంస్థలలో, గ్లోబల్ టాప్ 50లో స్థానం పొందింది, విశ్వవిద్యాలయం జూలై 15, 2024 న మొదటి దశ పిహెచ్‌డి అడ్మిషన్లను ముగిస్తున్నట్లు ప్రకటించింది.

అమృత విశ్వ విద్యాపీఠం విశ్వవిద్యాలయం ఏటా 7 కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లను ప్రత్యేకంగా  స్కాలర్స్, అసాధారణమైన ప్రతిభను పెంపొందించడం, అకడమిక్ ఎక్సలెన్స్‌ను ప్రోత్సహించడం, మొదటి 3 సంవత్సరాలలో ఫుల్ టైం స్కాలర్స్‌కు నెలకు రూ.35,000/- వరకు గ్యారంటీ స్కాలర్‌షిప్‌లతో సహా ప్రదానం చేస్తుంది. ఈ స్కాలర్‌షిప్‌లతో పాటు, ప్రతిష్టాత్మక సమావేశాలకు హాజరు కావడానికి, పీర్-రివ్యూడ్ జర్నల్స్‌లో ప్రచురించడానికి స్కాలర్లు ఆర్థిక సహాయాన్ని పొందుతారు. అమృత క్యాంపస్ లలోని అన్ని రీసెర్చ్ ల్యాబ్‌లలో ఎలాంటి ఖర్చు లేకుండా ప్రయోగాల సౌకర్యాల నుండి కూడా వారు ప్రయోజనం పొందుతారు.

ఈ విశ్వవిద్యాలయం సమాజాన్ని గణనీయంగా ప్రభావితం చేసే దాని నిబద్ధతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. జీవితం కోసం కరుణతో కూడిన పరిశోధన, విద్యకు ప్రాధాన్యతనిస్తుంది. విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్, ఆర్ట్స్, హ్యూమానిటీస్ కామర్స్, ఫిజికల్ సైన్సెస్, సోషల్  బిహేవియరల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, లైఫ్ సైన్సెస్  మెడికల్ సైన్సెస్ వంటి రంగాలలో విభిన్న పరిశోధన అవకాశాలను అందిస్తుంది.

అమృత విశ్వ విద్యాపీఠం విశ్వవిద్యాలయం పిహెచ్‌డి విద్యార్థులు ప్రఖ్యాత ప్రపంచ శాస్త్రవేత్తలతో వారికి సలహాదారులుగా పని చేసే అవకాశం ఉంది. విద్యార్థి తమ పరిశోధన లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి ప్రపంచ స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు, వనరులను యాక్సెస్ చేయవచ్చు. ఈ కార్యక్రమం ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి, విద్యారంగం, పరిశ్రమలో అంతర్జాతీయ నిపుణులతో సహకరించడానికి, వారి నమోదు సమయంలో 25 లక్షల వరకు స్టైపెండ్‌లు, పరిశోధన కార్యకలాపాల ద్వారా గణనీయమైన మద్దతు పొందేందుకు అవకాశాలను అందిస్తుంది.

ఈ సంస్థ యూనివర్శిటీ ఆఫ్ బఫెలో, న్యూయార్క్, యూనివర్శిటీ ఆఫ్ న్యూ మెక్సికో, వ్రిజే యూనివర్సిటీ, ఆమ్స్టర్ డామ్, యూనివర్శిటీ ఆఫ్ ఎల్'అక్విలా (ఇటలీ), బార్సిలోనా టెక్ (యుపిసి) పొలిటెక్నికో డి మిలానో, ఇటలీతో సహా ఇతర ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో బలమైన సహకారాన్ని ఏర్పరచుకుంది.  ఈ భాగస్వామ్యాలు డ్యూయల్-పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లు, కొటుటెల్లే డిగ్రీలు, ఇంటిగ్రేటెడ్ పిహెచ్‌డిప్రోగ్రామ్‌లతో సహా విద్యాపరమైన వృద్ధి, సహకారానికి అదనపు మార్గాలను అందిస్తాయి.

కాబోయే అభ్యర్థులు అమరావతి, అమృాఎతపురి, బెంగళూరు, కోయంబత్తూర్, చెన్నై, కొచ్చి, మైసూరు మరియు ఫరీదాబాద్ లలో ఉన్న అమృాఎత క్యాంపస్ లలో దేనిలోనైనా చేరవచ్చు. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలలో కనీసం 60% కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎంపిక ప్రక్రియలో వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ మూల్యాంకనం ఉంటుంది.

నెట్/గేట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు వ్రాత పరీక్ష నుండి మినహాయింపు కలదు, నేరుగా ఇంటర్వ్యూకు అర్హులు. అమృత విశ్వ విద్యాపీఠం విశ్వవిద్యాలయంలో 2024 మొదటి దశ పిహెచ్‌డి అడ్మిషన్లు జూలై 15, 2024 న ముగుస్తాయి. ఆసక్తి గల వ్యక్తులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి www,amrita,edu/phd ఆఫీషియల్ వెబ్ సైట్ ను సందర్శించవచ్చు లేదా phd@amrita. eduకు ఈ-మెయిల్ చేయండి.

అమృత విశ్వవిద్యాలయం గురించి

అమృత విశ్వ విద్యాపీఠం (అమృత విశ్వవిద్యాలయం) భారతదేశంలోని మల్టీ-క్యాంపస్, బహుళ-క్రమశిక్షణా పరిశోధన, బోధనా విశ్వవిద్యాలయం. దక్షిణ భారతదేశం అంతటా క్యాంపస్‌లతో, అమృత విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠతకు నిబద్ధత కలిగిన సంస్థగా ప్రసిద్ధి చెందింది.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 08):  జననేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి  75 వ జయంతి  ఘనంగా జరుపుకున్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మందమల్లమ్మ చౌరస్తాలో స్వర్గీయ  ఉమ్మడి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు  రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి విచ్చేసి  పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా హృదయాల్లో చిరస్మియంగా నిలిచారు. ఆయన జననేత  ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నప్పుడు  చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా చైర్మన్ పర్సన్ తీగల  సురేందర్ రెడ్డి, పైల శేఖర్ రెడ్డి,  విజయ్ రెడ్డి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,  కార్యకర్తలు  తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

మంచాల, మేజర్ న్యూస్ (జులై 08) : మండల కేంద్రంలో సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు  కాంగ్రెస్ పార్టీ  శ్రేణులు  ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆలోచన చేసి ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, వృద్ధులకు ఫెన్షన్ , ఆపదలో ఉన్నవారికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇప్పటికీ పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ, పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్, నరేందర్ఎడ్డి, నాయకులు ఎండీ వాజీద్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, మాజీ సర్పంచ్‌లు రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, గుండెమోని మల్లేష్, సత్తయ్య పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగించాలి

మంచాల, మేజర్ న్యూస్ (జులై 08) : రాష్ట్రంలోని మత్స్య కారులకు భరోసా కల్పించేందుకు ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని  టిఎం కెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు.

# బోల్టన్ స్కూల్ 16వ  ఫౌండేషన్ డే వేడుకలు





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; బోల్టన్ స్కూల్ 16వ  ఫౌండేషన్ డే వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి.  ఈ పాఠశాలను దివంగత అంకరాజు విద్యా రాణి 7 జూలై 2008న స్థాపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి గోపాల్ కృాఎష్ణ బేగంపేట్ పాల్గొన్నారు.  ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుభాషిణి రావు తాళ్లూరి మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులను ప్రముఖ నాయకులుగా, స్వయం ప్రతిపత్తిగల, పోటీతత్వం గల వ్యక్తులుగా ఎదగాలనేదే మా పాఠశాల ధ్యేయమన్నారు.  విద్యార్థులు తమ ప్రత్యేక ఆలోచనా సామర్థ్యాలతో ప్రగతిశీల సమాజాన్ని రూపొందించగలగాలి.  ఈ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల కోసం కిమ్స్ హాస్పిటల్ మరియు మాక్సివిజన్ ఆసుపత్రుల సహాయంతో వైద్య శిబిరం నిర్వహించింది.  ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ గాయత్రీదేవి, రాజరత్నం, అమితేష్, పావని సాయి, రాజశేఖర్, వరలక్ష్మి, చంద్రశేఖర్, రత్న, పండరి, దీపిక, వర్రపసాద్, హరీష్, మురళీకృాఎష్ణ స్కూల్ స్టాఫ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైటెక్ పైప్స్ లిమిటెడ్ ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో అత్యధిక పన్ను చెల్లింపుదారుగా గౌరవం పొందింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హై-టెక్ పైప్స్ లిమిటెడ్ భారతదేశంలోని ప్రముఖ స్టీల్ పైప్స్ కంపెనీలలో ఒకటి, ఉత్తర్రపదేశ్ వాణిజ్య పన్నుల శాఖ ద్వారా బులంద్షహర్ జిల్లాలో 2023-24కి అత్యధిక పన్ను చెల్లింపుదారుగా (భామా షా అవార్డు) గుర్తింపు పొందినట్లు ప్రకటించడం గర్వంగా ఉందనీ సంస్థ ఓ ప్రకటన లో పేర్కొంది. సకాలంలో మరియు పారదర్శకంగా పన్నుల చెల్లింపు ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు హై-టెక్ పైప్స్ అందించిన సహకారాన్ని ఈ ప్రతిష్టాత్మక అవార్డు గుర్తిస్తుంది.  సమ్మతి మరియు నైతిక వ్యాపార పద్ధతుల పట్ల కంపెనీ యొక్క నిబద్ధత ఈ విశిష్ట గుర్తింపును పొందింది. హైటెక్ పైప్స్ లిమిటెడ్ చైర్మన్  మేనేజింగ్ డైరెక్టర్  అజయ్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన వ్యాపార విధానాల పట్ల తమ అంకితభావాన్ని మరియు మన దేశ అభివృాఎద్ధికి తోడ్పాటునందించే  నిబద్ధతను ప్రతిబింబించే ఈ అవార్డును అందుకోవడం మాకు గర్వకారణం గా వుందన్నారు.  యూ.పి. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా గుర్తింపు మరియు సమ్మతి మరియు పారదర్శకత యొక్క అత్యున్నత ప్రమాణాలను కొనసాగించడం.  అంతకుముందు, కంపెనీ తన ఆదాయాలను మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి నివేదించింది మరియు ఉక్కు ధరలను బాగా తగ్గించడం వల్ల సవాలుతో కూడిన వాతావరణం ఉన్నప్పటికీ, ఈ త్రైమాసికంలో కంపెనీ 1.07 లక్షల మెట్రిక్ టన్నులు మరియు సంవత్సరానికి అత్యధిక పరిమాణాన్ని సాధించింది. వాల్యూమ్ 3.91 లక్షల టన్నులు.  ఇది సంస్థ యొక్క నాయకత్వం  బ్రాండింగ్ స్థానాన్ని మరింత స్థిరపరుస్తుంది.  బిట్ బై బిట్ వన్ మిలియన్ టన్ను విజన్ సాధించే దిశగా కంపెనీ ముందుకు సాగుతుందన్నారు.

# నగరానికి చెందిన చీఫ్ చెస్ కోచ్ ఉద్దిస చైతన్య సురేష్‌కు డాక్టరేట్ ప్రదానం




సోమాజిగూడ/మేజర్ న్యూస్ :  నగరానికి చెందిన చీఫ్ చెస్ కోచ్ ఉద్దిస చైతన్య సురేష్ గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. మలేషియాలోని ది థేమ్స్ ఇంటర్నేషనల్ యునివర్సిటీ ఆఫ్ ఫ్రాన్స్ ఆద్వర్యంలో ఇండో గ్లోబల్ సమ్మిట్ అవార్డ్స లో భాగంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో చైల్డ్ సైకాలజీ ఇన్ రెఫరెన్స్ ఆఫ్ చెస్ లో గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ ప్రతినిధుల నుండి అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య సురేష్ మాట్లాడుతూ నగరంలోని ఏకాగ్ర చెస్ అకాడమీ చీఫ్ కోచ్ గా వ్యవహరిస్తున్నానని, ఈ అవార్డు నాలో మరింత భాధ్యతను పెంచిందని, చెస్ లో భారత్ ని అగ్రగామిగా నిలపడానికి నావంతు కృాఎషి చేస్తానని తెలియజేశారు. చైతన్యకు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు ఆనందం వ్యక్తం చేశారు.